26-06-2025
గురువారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 267 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



# సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలి

పంచాయతీల గడువు 2024 జనవరి 31 నాటికే ముగిసినా ఇప్పటివరకు ఎందుకు ఎన్నికలు నిర్వహించడంలేదని ప్రశ్నించింది. కాగా, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో జాప్యం రాజ్యాంగంలోని ఆర్టికల్ 243E, ఆర్టికల్ 243K లకు విరుద్ధమని పిటిషనర్‌లు తమ పిటిషన్‌లలో పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలో కులగణన సర్వే జరుగుతున్నందున ఎన్నికల నిర్వహణకు తమకు మరికొంత సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరింది. అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు తమకు అదనంగా మరో 60 రోజుల సమయం ఇవ్వాలని కోర్టుకు విన్నవించింది. అయితే పంచాయతీ ఎన్నికల గడువు ముగిసిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా నిర్వహించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని జస్టిస్ మాధవీ దేవి నిలదేశారు.

- రాష్ట్ర ఎన్నికల సంఘాన్నిఆదేశించిన తెలంగాణ హైకోర్టు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 25 :**

స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణ లో గతేడాది ఫిబ్రవరితోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దీనిపై దాఖలైన ఆరు పిటిషన్‌లను జస్టిస్ మాధవి బెంచ్ విచారించింది. ఇవాళ తీర్పు వెల్లడించిందితెలంగాణలో గతేడాది ఫిబ్రవరితోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దీనిపై దాఖలైన ఆరు పిటిషన్‌లను జస్టిస్ మాధవి బెంచ్ విచారించింది. ఇవాళ తీర్పు వెల్లడించింది.

పిటిషనర్ల ఏమని వాదించారంటే... గతేడాది ఫిబ్రవరితో సర్పంచుల పదవీ కాలం ముగిసిందని తెలిపారు. ఇన్ని రోజులు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేస్తున్నారని కోర్టుకు విన్నవించారు.సర్పంచ్‌ల స్థానంలో ప్రత్యకే అధికారులను నియమించి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. దీని వల్ల ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని కోర్టు ముందు ఉదాహరణలతో ఉంచారు. మరోవైపు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా రావడం లేదని వివరించారు. కేంద్రం నుంచి నిధులు వస్తాయని చాలా మంది సర్పంచ్‌లు సొంత నిధులతో అభివృద్ధి పనులు చేశారని ఆ నిధులు రాక అప్పులు పాలయ్యారని వాపోయారు. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టుకు రిక్వస్ట్ చేశారు. పిటిషనర్ల వాదనకు ప్రభుత్వం తరపున ఏజీ కౌంటర్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేయాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఈ ప్రక్రియ చేపట్టడానికి టైం పడుతుందని పేర్కొన్నారు. అదనంగా మరో నెలరోజులు గడువు కావాల్సి ఉందన్నారు. ఎన్నికల సంఘం తరపున కూడా వాదనలు వినిపించిన న్యాయవాది రిజర్వేషన్ల ప్రక్రియతోనే నిర్వహణ ఆలస్యమవుతుందన్నారు. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల వచ్చిన వెంటనే ప్రక్రియ

...మిగతాది 2 లో

# విద్యా వ్యవస్థను మరింత పటిష్టం



**ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన తరగతి గదులను నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉన్నత ప్రమాణాలతో తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని చెప్పారు.**

**జయభేరి, హైదరాబాద్, జూన్ 25 :**

విద్యా శాఖపై ముఖ్యమంత్రి తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. జిల్లాల్లో అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని ఈ సందర్భంగా ఆదేశారు జారీ చేశారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని అధికారులు సీఎం గారికి వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అందుకు అనుగుణంగా పాఠశాలల్లో వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని, అందుకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని చెప్పారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి గారు అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్ లో చేరేలా చూడాలని సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని, తద్వారా వారి భవిష్యత్తుకు ఢోకా ఉండదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# పీ4లో మార్గదర్శుల సంఖ్యా పెంచాలి

- ఎన్ఆర్ఐల భాగస్వామ్యం పెంచేందుకు విదేశాల్లో పీ4 సలహాదారుల నియామకం
- ఎంపికైన బంగారు కుటుంబాల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సర్వే
- మంచి ఫలితాలు చూపిన మార్గదర్శులకు గుర్తింపు,
- పీ4పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2 లో



# స్పేస్ లోకి శుభాంశు

## ప్రధాని విషెస్

**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 25:**

శుభాంశు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి దూసుకెళ్లిన రెండో భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. భారత అంతరిక్ష చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభమయ్యింది. రోదసీలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. శుభాంశు శుక్లా సి మరో ముగ్గురు వ్యోమగాములను తీసుకుని యాక్సియం4 నింగిలోకి దూసుకెళ్లింది. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్‌సెంటర్‌లో చేపట్టిన ఫాల్కన్ 9 రాకెట్ ప్రయోగం విజయవంతంగా

...మిగతాది 2 లో



# ఇవాల్టి నుంచే ఆషాడ బోనాలు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 25:**

హైదరాబాద్ లో ఆషాఢ బోనాల సందడి మొదలైంది. తొలిబోనం గోల్కొండ జగదాంబికకు సమర్పించన్నారు. జూన్ 26 ఆషాఢ మాసం ప్రారంభమవుతుంది.. ఆషాడంలో వచ్చే తొలి గురువారం లేదా ఆదివారం రోజు బోనాల సంబురం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది ఆషాఢ మాసం జూన్ 26 గురువారం నుంచి ప్రారంభమవుతోంది. ఈ నెల మొత్తంమీద వచ్చే గురువారం, ఆదివారాల్లో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు

...మిగతాది 2 లో

# చట్టపరంగా బంకచర్లను అడ్డుకుంటాం

- ఈ నెల 30 న ప్రజాభవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మెడిగడ్డ,అన్నారం,సిందిళ్ళ బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్.డి.ఎస్.ఏ కన్సల్టెంట్ గా వ్యహరిస్తుంది
- సత్వరమే నాగార్జున సాగర్ లో పూడిక తీతకు ఆదేశాలు
- నీటిపారుదల శాఖాలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్
- ఆధుని సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ
- టన్నేల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు
- అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించిన టన్నేల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మొహారా జులైలో చేరిక
- భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్ గా పనిచేసిన జనరల్ హార్బల్ సింగ్
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



**జయభేరి, హైదరాబాద్, జూన్ 25 :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరిబంకచర్లను చట్టపరంగా అడ్డుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణా రైతాంగం ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా చూడడమే తమ ముందున్న కర్తవ్యమని ఆయన తేల్చిచెప్పారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణా ప్రాంత ప్రయోజనాలు ఏ విధంగా దెబ్బ తింటాయో, నష్టం ఎలా వాటిల్లుతుందొ నన్న అంశంలో బలమైన వాదనలు వినిపించి ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలువరిస్తామన్నారు. బుధవారం మధ్యాహ్నం ఎర్రమంజిల్ కాలనీ లోని నీటిపారుదల శాఖా కేంద్ర కార్యాలయంలో నీటిపారుదల శాఖా ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. నీటిపారుదల శాఖా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ.ఎన్.సి మహమ్మద్ అంజత్ హుస్సేన్, ఇ. ఎన్.సి ఓ&యం డిప్యూటీ ఇ. ఎన్.సి శ్రీనివాస్ లతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్ట్ తో

...మిగతాది 2 లో

ప్రభాత జయభేరి

▸▸ మొదటిపేజీ తరువాయి

## సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలి

ప్రారంభిస్తామని కోర్టుకు తెలిపారు. అటు ప్రభుత్వం, ఇటు ఎన్నికల సంఘం కూడా మరో గడువు కోరాయి. అన్నింటిని పరిగణలోకి తీసుకున్న కోర్టు సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తీర్పు చెప్పింది. రాజ్యాంగం ఏమి చెబుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికలు 30 సెప్టెంబర్ 2025లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. అయితే, ఈ తీర్పును ఏ అంశాలను పరిగణనలోకి తీసుకుని హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది, రాజ్యాంగం స్థానిక సంస్థల ఎన్నికలపై ఏం చెబుతుందో సమగ్రంగా పరిశీలిద్దాం.

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగ విధి రాజ్యాంగంలోని 73వ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పించారు. దీని ప్రకారం, గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసిన తర్వాత ఆరు నెలల్లోగా కొత్త పాలక వర్గం ఏర్పాటు చేసేందుకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇది రాజ్యాంగ విధి. తెలంగాణలో 12,991 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పంచాయతీల పాలకవర్గం గడువు 2024 జనవరితో ముగిసింది. అప్పటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పంచాయతీలు ఉన్నాయి. ఆరు నెలల గడువులోగా ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకునే హైకోర్టు ఎన్నికల నిర్వహణకు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక ప్రభుత్వాలలో ప్రజల ప్రాతినిధ్యం లేకపోవడం ప్రస్తుతం పంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో నడుస్తున్నాయి. కానీ రాజ్యాంగం ప్రకారం పంచాయతీల పాలన ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గం ద్వారా నడవాల్సి ఉంది. ప్రత్యేక అధికారుల పాలన తాత్కాలిక ఏర్పాటు తప్ప ప్రజాస్వామ్యబద్ధమైన వ్యవస్థ కాదని కోర్టు అభిప్రాయం. స్థానికంగా ప్రజల భాగస్వామ్యంతోనే పాలన జరగాలన్నది రాజ్యాంగ స్ఫూర్తి. వారి భాగస్వామ్యం లేకపోవడం అంటే ప్రజల గొంతుకను అణిచివేయడమని హైకోర్టు అభిప్రాయపడింది. ఎన్నికల జాప్యానికి సంబంధించి ఎన్నికల సంఘం కోర్టు ముందు ఉంచిన కారణాలను సాకులుగా భావించి న్యాయస్థానం తిరస్కరించింది.

**ఎన్నికల నిర్వహణలో జాప్యానికి ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం చెప్పిన కారణాలివే:**

1. గ్రామ పంచాయతీల పునర్విభజన, కొన్ని గ్రామ పంచాయతీలు సరిహద్దుల పునర్విభజన పెండింగ్‌లో ఉన్నాయి.
2. ఓటర్ల జాబితాలో సవరణలు పూర్తిగా జరగలేదని, మార్పులుచేర్పులు, తొలగింపు వంటి ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు.
3. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన ప్రక్రియ ఖరారు కాలేదు.
4. వర్షాకాలంలో ఎన్నికల నిర్వహణ కష్టమైన పని.

ఈ కారణాలను హైకోర్టు తప్పుబట్టింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సాకులు చెబుతున్నారని ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని న్యాయస్థానం ఆక్షేపించింది. ఈ ప్రక్రియను ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుగానే పూర్తి చేసి ఉండాలని అభిప్రాయపడింది. వర్షాకాలంలో అవసరమైన చర్యలు చేపట్టి ఎన్నికలను పూర్తి చేయాలని ఆదేశించింది. సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది.

**స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రజాప్రయోజన వ్యాజ్యాలు**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం చేస్తుందని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వంపై కొందరు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు వేశారు. అందులో రాష్ట్ర ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన తన విధులు నిర్వర్తించడంలో విఫలమైందని, ప్రజాస్వామ్య ప్రక్రియను అడ్డుకుంటుందని పేర్కొనడం జరిగింది. ఈ పిటిషన్లను కొందరు మాజీ సర్పంచ్‌లు, సామాజిక కార్యకర్తలు, రాజకీయనేతలు వేయడం జరిగింది. దీనిపై స్పందించిన హైకోర్టు విచారణను చేపట్టింది. ఎన్నికల సంఘం చూపించిన కారణాలను తప్పుబట్టిన హైకోర్టు సెప్టెంబర్ 30వ తేదీలోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ఎన్నికల సంఘం త్వరలోనే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను జారీ చేయాల్సి ఉంటుంది.

## బంకచర్లను అడ్డుకుంటాం


తెలంగాణాకు సంభవించనున్న ముప్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి ఈ నెల 19 న కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ కు సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను ఇచ్చామన్నారు. బంకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ఫ్రీఫిజిబిలిటీని నివేదికను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమోదించవద్దని తేల్చిచెప్పామన్నారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణా రాష్ట్ర నీటి కేటాయింపులపై ప్రభావం చూపుతుందని దానిని దృష్టిలో పెట్టుకుని నివేదికను తిరస్కరించాలని కోరామన్నారు. అందుకు స్పందించిన కేంద్ర మంత్రి పాటిల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన నివేదికను ఆమోదించ లేదని,త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఆయన వివరించారు. పదేళ్ల బి.ఆర్.యస్ పాలనలో పుట్టుకొచ్చిన గోదావరిబంకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణా ప్రయోజనాలకు జరిగే నష్టం పై ఈ నెల 30 న ప్రజాభవన్ లో మధ్యాహ్నం 3 గంటలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను ఏర్పాటు చేశామన్నారు. టన్నెల్ నిర్మాణాలలో అపారమైన అనుభవం కలిగిన సుప్రసిద్ధ సైనికాధికారు లిద్దరిని నీటిపారుదల శాఖలోకి తీసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఇటీవల రోహ్తాంగ్,జోజిలా టన్నెల్ నిర్మాణంలో పనిచేసిన ఇద్దరు అధికారులను వినియోగించుకునేందుకు నీటిపారుదల శాఖా కసరత్తు చేస్తుందన్నారు.

## స్పేస్ లోకి శుభాంశు

అంతరిక్షంలోకి వెళ్లింది. కొద్ది క్షణాల తర్వాత రాకెట్ నుంచి క్యాప్సుల్ విడిపోయి ఐఎస్ఎస్ దిశగా ప్రయాణం చేసింది. ఈ ప్రయోగం మే 29న జరగాల్సి ఉన్నప్పటికీ పలు దఫాలుగా వాయిదా వచ్చింది. ఇవాళ మాత్రం అన్ని అడ్డంకులను అధిగమించి ప్రయోగం విజయవంతమయ్యింది. స్పేస్‌లో అడుగు పెట్టగానే జైహింద్.. జై భారత్ అన్న సందేశాన్ని శుభాంశు శుక్లా పంపించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు పలువురు ప్రముఖులు శుభాంశు శుక్లాను అభినందించారు. ISSలో అడుగు పెడుతున్న తొలి భారతీయుడు శుభాంశు శుక్లా అని ప్రశంసించారు ప్రధాని మోదీ. యాక్సియం4 ప్రయోగం విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. నా భుజాలపై త్రివర్ణ పతాకం ఉంది.. మీ సెకనుకు 7.5 కిలోమీటర్ల వేగంతో యాక్సియం4 ప్రయాణం చేస్తోందన్నారు శుభాంశు శుక్లా.. ఈ యాత్ర ఎంతో అద్భుతంగా ఉందని సందేశమిచ్చారు .. ప్రతి భారతీయుడి ఆశీస్సులు తనకు కావాలన్నారు. శుభాంశు శుక్లా స్వస్థలం లక్నోలో సంబరాలు అంబారన్ని తాకాయి. శుభాంశు పేరంట్స్ కళ్ల నుంచి ఆనంద భాష్పాలు వచ్చాయి.అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్' ఈ మిషన్‌ను చేపట్టింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ .. ఇస్రో , అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), యూరప్ అంతరిక్ష సంస్థలు ఇందులో కీలకపాత్ర పోషించాయి. శుభాంశు శుక్లాతో పాటు మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ (అమెరికా), స్పెషలిస్టులు టిబర్ కపు (హంగరీ), స్లావోస్జ్ ఉజ్నాన్‌స్కీ విస్నియెస్కీ (పోలండ్) రోదసిలోకి వెళ్లారు. ఈ ప్రయోగంలో శుభాంశు మిషన్ పైలట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతరిక్షంలో ఆయన్ను 'శుక్స్'గా పిలుస్తారు. 28 గంటల ప్రయాణం తర్వాత భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) చేరుకుంటారు. రేపు సాయంత్రం 4.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) వీరి వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం అవుతుంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజుల పాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో అక్కడి నుంచి ముచ్చటిస్తారు. భారత్ గగన్‌యాన్‌కు శుభాంశు అంతరిక్ష యాత్ర ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఐఎస్ఎస్‌లో శుభాంశు.. ఇస్రో తరఫున ఏడు ప్రయోగాలు నిర్వహిస్తారు. దీర్ఘకాల రోదసి యాత్రల సమయంలో పోషకాహారం, జీవనాధార వ్యవస్థల విషయంలో ముందడుగు వేయడానికి ఉద్దేశించిన ప్రయోగం కూడా ఇందులో ఉంది. రోదసీలో ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని శోధిస్తారు. నాసా నిర్వహించే ఐదు ఉమ్మడి అధ్యయనాల్లో శుభాంశు పాల్గొంటారు. మొత్తం మీద యాక్సియం4 వ్యోమగాములు 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహిస్తారు. తద్వారా ఐఎస్ఎస్‌లో ఒకే మిషన్‌లో అత్యధిక సంఖ్యలో ప్రయోగాలు చేపట్టినట్లవుతుంది. 984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ కార్యక్రమం కింద సోయుజ్ టి11 వ్యోమనౌకలో రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఆ తర్వాత శుభాంశు శుక్లా మళ్లీ రోదసీ లోకి దూసుకెళ్లారు.

# అమ్మాయిలా..!? హంతకులా..!?

**లేచింది మహిళా లోకం నిద్దుర లేచింది పురుష ప్రపంచం అని ఓ సినీ కవి రాసిన పాట ఖచ్చితంగా మనం యాది పెట్టుకోవాలి. మహిళా లోకం లేచింది కానీ మరీ ఇంత క్రూరమైన ఆలోచనలకు తమ మెదడును ఎందుకు పదును పెడుతున్నారో అర్థం కావట్లేదు. కన్న తల్లిదండ్రులు కాస్త మందలించారని తల్లిదండ్రులని కడతేర్చే అమ్మాయిలు ఈ రోజుల్లో చూస్తున్నామంటే అది ఎంత దౌర్భాగ్యము మనం అర్థం చేసుకోవాలి...**



✍ జయభేరి, హైదరాబాద్ :

ఆధునిక సమాజం సాంకేతిక పరిజ్ఞానం అవధులు దాటుతున్న జ్ఞాన సంపాదన, ఇవన్నీ నాణానికి ఒకవైపు ఉంటే ఇంకోవైపు ఆడపిల్లకి గౌరవం ఇవ్వాలి. ఆడపిల్లల్ని గౌరవించడంలో నేర్చుకోవాలి. అనే సూక్తులు ఇకముందు మనం భవిష్యత్తులో చూడమేమో... ఎందుకంటే ఈ గత కొంతకాలంగా వార్త దినపత్రికల్లో వస్తున్న కథనాలను పరిశీలిస్తే... జీడిమెట్ల కేసు అయితేనేమి ప్రేమ పేరుతో వివాహం తర్వాత భర్తను హతమార్చడం, ఇలాంటి ఎన్నో కేసులలో మహిళలే అతి కిరాతకమైన దుశ్చర్యకు పాల్పడుతున్నారు. ఒకనాడు మగవాళ్ళ ముందు తల ఎత్తుకోలేని పరిస్థితిలో మహిళ తన మనుగడను కొనసాగించింది. రాను రాను కుటుంబ వ్యవస్థలో ప్రధాన భూమిక పోషించినప్పటికీ వంటింటి కుందేలుగా తన జీవితాన్ని అనుభవించింది.. ఆ తర్వాత 20వ శతాబ్దం దాటిన దగ్గర నుంచి మహిళ అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరిస్తూ మగవారికి సాటిగా ధీటుగా ఉద్యోగ అవకాశాల్లోనూ జ్ఞాన సంపాదనలోనూ ఆరితేరి పోటీ ప్రపంచాన్ని ఏర్పరచుకుంది. అందుకే లేచింది మహిళా లోకం నిద్దుర లేచింది పురుష ప్రపంచం అని ఓ సినీ కవి రాసిన పాట ఖచ్చితంగా మనం యాది పెట్టుకోవాలి.

మహిళా లోకం లేచింది కానీ మరీ ఇంత క్రూరమైన ఆలోచనలకు తమ మెదడును ఎందుకు పదును పెడుతున్నారో అర్థం కావట్లేదు. కన్న తల్లిదండ్రులు కాస్త మందలించారని తల్లిదండ్రులని కడతేర్చే అమ్మాయిలు ఈ రోజుల్లో చూస్తున్నామంటే అది ఎంత దౌర్భాగ్యము మనం అర్థం చేసుకోవాలి... తన ప్రేమకు అడ్డు వస్తుంది అని కన్నవాళ్లను కడతేర్చిన

**అమ్మాయిలు 20 సంవత్సరాల లోపే ప్రేమ అనే పేరుతో ఒకరిని కాకుండా ఇద్దరిని కాకుండా ఇలా అనేకమందిని తమ వైపు తిప్పుకుంటూ అవసరాలు తీర్చుకుంటున్న మహిళలు కూడా లేకపోలేదు. వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే అసలు అమ్మాయిలకు టేస్ట్ ఉండదు ఎంత అందమైన అమ్మాయి అయినా ఒక రోగ్ ప్రేమిస్తుంది..**

కూతుర్లను ఎలా చూడాలో అర్థం కావట్లేదు... ఇన్స్టాల్ చాటింగ్లో స్నాప్పుల్లో అప్రోచ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక నెంబర్ దొరికితే చాలు అమ్మాయిలను వలవేసి చెరపట్టే అబ్బాయిల కంటే కూడా అమ్మాయిలే పదవ తరగతి నుంచి తన జీవిత భాగస్వామిని తానే ఎంచుకునే అంత స్వాతంత్రం వచ్చినట్టుగా భావించి ప్రేమ అనే పేరుతో రాక్షసంగా ప్రవర్తిస్తున్నారు.

నిజానికి అబ్బాయిలు పూర్తిగా చెడిపోతున్నారు అని అనుకుంటాం కానీ, 20 సంవత్సరాలు దాటిన ప్రతి అబ్బాయి శరీర దారుణ్యం కోసం బిజినెస్ లో ఉన్నత చదువుల కోసం కుటుంబ భారంతో



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

ముందుకు వెళుతున్నారు కొంతమంది యువత... మరి కొంతమంది యువత డ్రగ్స్ మద్యపానియాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు...

ఇంకోవైపు అమ్మాయిలు 20 సంవత్సరాల లోపే ప్రేమ అనే పేరుతో ఒకరిని కాకుండా ఇద్దరిని కాకుండా ఇలా అనేకమందిని తమ వైపు తిప్పుకుంటూ అవసరాలు తీర్చుకుంటున్న మహిళలు కూడా లేకపోలేదు. వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే అసలు అమ్మాయిలకు టేస్ట్ ఉండదు ఎంత అందమైన అమ్మాయి అయినా ఒక రోగ్ ప్రేమిస్తుంది.. అని చెప్పడానికి ఎన్నో ఉదాహరణలు మన కళ్ళముందే నిత్యం దినపత్రికల్లో కనిపిస్తున్నాయి. ఇక అమ్మాయిలు ఒక్కసారి ప్రేమలో పడితే కనీసం కన్న తల్లిదండ్రులను కూడా చూడడం లేదు. కన్నవారిని కూడా కాదని ప్రేమించిన వాడిని ఎగరేసుకొని పోతున్నారు...

అబ్బాయిల విషయం అలా లేదు అమ్మాయిల ఆలోచనలకు భిన్నంగా నేటి తరం అబ్బాయిలు శరీర దారుఢ్యం కోసం కొంతమంది పరిగెడుతుంటే మరి కొంతమంది కెరియర్ కోసం రోజు ప్రయాస పడుతూనే ఉన్నారు. కాలాలు మారుతున్న కొద్దీ నవీన ఆధునిక సాంకేతిక రంగంలో ప్రజల జీవన పరిస్థితి పూర్తిగా ఆర్థిక భారంతో మారిపోతున్న ఆ భారం కన్నవాళ్ళపైనే పడుతుంది కానీ కన్న పిల్లలు మాత్రం అందులో ఆడపిల్లలు పూర్తిగా తమ ఆలోచన విధానాన్ని మార్చుకుంటున్నారు.

ప్రేమ పేరుతో ఎన్నో అరాచకాలకు ఆద్యం పోసే ఆలోచనల్లో కీలకపాత్ర అమ్మాయిలదే ఉంటుంది.. తాజాగా జీడిమెట్ల కేసులో సొంత తల్లిని కడతేర్చిన వైనం, మరొక అంశం ప్రేమించిన వాడితో పెళ్లి కాలేదని పెళ్లి చేసుకున్న వాడిని పథకం ప్రకారం చంపివేయడం... తమకు నచ్చిన వాటిని పెళ్లి చేయలేదని ఇల్లు వదిలి వెళ్ళిపోవడం కన్నవాళ్ళ పైనే కేసు పెట్టడం ఇలాంటి చాలా కేసులలో మహిళల పాత్ర ఎక్కువగా ఉంటుంది.. ఇక అబ్బాయిలు చాలావరకు కెరియర్ మీద దృష్టి పెడుతూ ఎక్కువ శాతం అబ్బాయిలు జీవితంలో స్థిరపడడానికి కష్టపడుతున్నారు... అమ్మాయిలు మాత్రం అవేవీ చేయకుండా ప్రేమ పేరుతో తల్లిదండ్రుల కంటే తమకే బాగా తెలుసు అనే ఆలోచనతో తమ జీవితాన్ని తామే నాశనం చేసుకుంటున్నారు... అమ్మాయిల అసలు వీళ్ళు అనే ప్రశ్న తలెత్తేలా వీళ్ళ ప్రవర్తన ఆలోచనలు ప్రతిరోజు దినపత్రికల్లో వస్తున్న వార్తలను పరిశీలిస్తే వామ్మో వీళ్ళు అమ్మాయిలా అనే సందేహం కలగక మానదు.



## ఇవాల్టి నుంచే ఆషాడ బోనాలు

.ఏటా ఉత్సవాలు ప్రారంభమయ్యేది గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారి సన్నిధి నుంచే. జూలై 13 ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి భక్తులు బోనాలు సమర్పించనున్నారు.

జూలై 20న పాతబస్తీ బోనాలు జరుగుతాయి. జూలై 21న జరగనున్న ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి. బోనాల షెడ్యూల్ లో భాగంగా జూన్ 26 గురువారం తొలిపూజ, జూన్ 29 ఆదివారం రెండో పూజ, జూలై 3 గురువారం మూడో పూజ, జూలై 6 ఆదివారం నాలుగో పూజ, జూలై 10 గురువారం ఐదోపూజ, జూలై 13 ఆదివారం ఆరో పూజ, జూలై 17 గురువారం ఏడో పూజ, జూలై 20 ఆదివారం ఎనిమిదో పూజ, జూలై 24 గురువారం తొమ్మిదవ పూజ జరగనుంది.

**జూన్ 26 గురువారం గోల్కొండ నుంచి మొదలు**

గోల్కొండ జగదాంబిక అమ్మవారికి సమర్పించే మొదటి బంగారు బోనంతో ఆషాఢ మాస బోనాల జాతర ప్రారంభమవుతుంది. మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి తొట్టెల ఊరేగింపు, చోటాబజార్‌లోని ఆలయ పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు జరుగుతుంది. ఇవన్నీ గోల్కొండ కోటకి చేరుకున్నాక ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పిస్తారు. భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు సప్తమాతృకలకు సమర్పించే బంగారు బోనంలో భాగంగా తొలిబోనం జగదాంబికకు సమర్పిస్తారు.

తెలంగాణలో బోనాల ఉత్సవాల్లో భాగంగా ఏటా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు కూడా బోనం సమర్పిస్తారు. ఈ ఏడాది జూన్ 29న దుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. ఇది రెండో బోనం అవుతుంది. జూలై 3 గురువారం బల్కంపేట అమ్మవారికి బోనం సమర్పిస్తారు..ఇదో మూడో బంగారు బోనం. జూలై 4 శుక్రవారం రోజు జూబ్లీ హిల్స్ పెద్దమ్మ తల్లికి నాలుగో బంగారు బోనం సమర్పిస్తారు.. శుక్రవారం పెద్దమ్మకు చాలా ప్రత్యేకమైన రోజు. జూలై 10 గురువారం రోజు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారు..ఇది ఐదో బంగారు బోనం. జూలై 15 చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి, జూలై 17న లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల కోసం తెలంగాణ ప్రభుత్వం 20 కోట్ల నిధులు మంజూరు చేసింది.

## పీ4లో మార్గదర్శుల సంఖ్య పెంచాలి

జీరో పావర్టీ లక్ష్యంగా ప్రభుత్వం తీసుకువచ్చిన పీ4 విధానంపై అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. మార్గదర్శుల గుర్తింపు, బంగారు కుటుంబాల ఎంపిక అంశాలపై సిఎం సమీక్షించారు. పీ4 విధానంలో మేలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19,15,771 బంగారు కుటుంబాలను గుర్తించగా వారిలో ఇప్పటి వరకు 87,395 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని అధికారులు వివరించారు. సమాజంలో చాలామంది ఏదో ఒక రూపంలో పేదలకు సాయం చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని, అలాంటి వారికి పీ4ను వేదికగా మార్చాలని సిఎం అన్నారు. మార్గదర్శకులుగా ఉండేవారిని సంప్రదించేందుకు... బంగారు కుటుంబాలను వారితో అనుసంధానం చేసేందుకు మరింత ఎక్కువ దృష్టిపెట్టాలని సిఎం సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిత్యం మోనిటరింగ్ చేసేందుకు కాల్ సెంటర్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. మార్గదర్శకులుగా ఉండాలనుకునే వారికి అసవరమైన సమాచారాన్ని, గైడెన్స్ ఇచ్చేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. మార్గదర్శులతో బంగారు కుటుంబాలను అనుసంధానించిన తరవాత.... అంతకుముందు వారి పరిస్థితి, బంగారు కుటుంబంగా ఎంపికైన తరువాత వారి జీవన ప్రమాణాలను తెలుసుకునేందుకు సర్వేలను కూడా నిర్వహించాలని సిఎం సూచించారు. కార్యక్రమం అమలుపై విధిగా ఆడిటింగ్ నిర్వహించడం, మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం, P4 ప్రభావాన్ని నివేదకల ద్వారా ఎప్పటికప్పుడు మార్గదర్శకులకు కూడా అందించాలన్నారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఐఆర్‌లు, సెలబ్రిటీలు, ఉన్నత వర్గాలవారితో ప్రత్యేక కార్యక్రమాలు పీ4 కాన్సెప్ట్‌ను వివరించి... వారిని మార్గదర్శులుగా ఉండేందుకు ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శుల భాగస్వామ్యం పెంచేందుకు టాప్ 100 కంపెనీలకు చెందిన సీఈఓలు, సివోవోలు, సీఎఫ్ఓ, ఎండిలు, చైర్మన్‌లతో నేరుగా తానే మాట్లాడి పిలుపునిస్తానని సిఎం అన్నారు. దీంతో పాటు దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారితో వర్చువల్ విధానంలో సమావేశమై కార్యక్రమ ప్రాధాన్యత, ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించి మార్గదర్శులుగా ముందుకొచ్చేందుకు వారిని ఆహ్వానిస్తానని అన్నారు. ఎన్ఆర్ఐలను పీ4 అడ్వైజర్లుగా పెట్టి....ఎన్ఆర్ఐలను మార్గదర్శకులుగా చేర్చేందుకు ప్రోత్సహించాలనే ఆలోచనతో ఉన్నట్లు సిఎం తెలిపారు. ఈ జీరో పావర్టీ, పీ4 కాన్సెప్ట్‌ను ప్రమోట్ చేసేందుకు రూపొందించిన పలు లోగోలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. త్వరలో ఒక లోగోను ఎంపిక చేయనున్నారు.

అదే విధంగా పీ4 ను ప్రారంభించిన మార్చి 30వ తేదీని పి4 వార్షికోత్సవంగా నిర్వహించి సాధించిన విజయాలను చాటి చెప్పాలన్నారు. అమరావతి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షకు మంత్రి పయ్యావుల కేశవ, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్



**జయభేరి, ఉప్పల్ :**

మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. రామంతపూర్ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు సిఐ సస్పెండ్

**జయభేరి, ఇల్లందు :**

ఉత్తర్వులను జారీ చేసిన మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి భార్య భర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించి వారి హక్కులకు భంగం కలిగించినందులకు గాను మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ ఇల్లందు సీఐ సత్యనారాయణ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసారు. పోలీసు అధికారులు గానీ,సిబ్బంది గానీ ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తే శాఖా పరమైన విచారణ జరిపి క్రమశిక్షణా చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేసారు.మరింత సమాచారం తెలియల్సి ఉంది..!!

## రైతు భరోసా సంబరాలు అవసరమా

- తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్



**జయభేరి, గజ్వేల్, జూన్ 24 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు భరోసా సంబరాలు అవసరం లేదని జగదేవపూర్ మండలం ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేసిన తర్వాత రైతు భరోసా సంబరాలు చేసుకోవాలని అన్నారు,ఏ గ్రామంలో కూడా పూర్తిగా రుణమాఫీ కాలేదని,మహిళలకు ఇస్తా అన్న మహాలక్ష్మి పథకం, రాజీవ్ యువ వికాసం పథకాలు అమలు చేయాలని,ఇందిరమ్మ ఇళ్లకు కొర్రీలు మానాలని, రైతు భరోసా ఎకరాకు 15000 ఇస్తా అని 12000 తగ్గించారని అది కూడా కొంత మందికే వచ్చాయని అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం సమయానికి రైతులకు రైతు బంధు నిధులు విడుదల చేసిందని, యూరియా కొరత లేకుండా చేసిందని,నేడు రైతులు యూరియాకోసం క్యూ కడుతున్నారు అని అన్నారు. రైతులకు మేలు చేకూర్చే పనులు చేయాలని. వృధా ఖర్చులు మానాలని, రైతు భరోసా సంబరాలు పేరిట ఖర్చు చేయడం తగదని అన్నారు.

## కల్వకుంట్ల కుటుంబానికి మాట్లాడే అర్హత లేదు

- రేఖ బోయలపల్లి, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

**జయభేరి, భద్రాద్రి :**

ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ, భద్రాద్రి రాములవారి కళ్యాణానికి పట్టువస్త్రాలు తీసుకెళ్లలేక మనువని తో పంపించిన ఘనత వారి కుటుంబానిదే. పదేళ్ల TRS పాలనలో భద్రాచలం గ్రామాలపై ఒక్క తీర్మానం లేదు. 2014లో కవిత మాట్లాడారు... 2015లో స్టేట్‌మెంట్ ఇచ్చారు... తర్వాత? మౌనం. ఏ రోజు కూడా ప్రధానమంత్రిని కలిసి మాట్లాడారా? "తెలంగాణ మట్టి" అన్న వాళ్లే, అదే మట్టిని ఆంధ్రకు వదిలేశారు. భావోద్వేగం పేరు చెప్పే అర్హత మీకు ఉందా? అసెంబ్లీలో ప్రస్తావన లేదు. సుప్రీంకోర్టులో పిటిషన్ లేదు. కేంద్రానికి ఒక అడుగు లేదు. ఇవి ముంపు జాబితాలో లేనప్పటికీ ఇంకా ఆంధ్రాలో ఎందుకు ఉన్నాయి? TRSకి పదేళ్ల అవకాశం ఉండి కూడా ఎందుకు పరిష్కరించలేదు. ఇప్పుడు బలహీన వర్గాల పేరిట సెంటిమెంట్ డ్రామా ఎందుకు? కానీ... కాంగ్రెస్ మాత్రం. ప్రతి వేదికపై భద్రాచలం గ్రామాలపై గళమెత్తింది. ప్రగతి సమావేశంలో స్పష్టమైన డిమాండ్లు చేసింది. అధికారంలో ఉన్నా లేకున్నా న్యాయం కోసం వెనకడుగు వేయదు.





TRS కథ: ఫొటోలు • డైలాగులు • మౌనం

కాంగ్రెస్ కథ: ప్రజలతో పోరాటం • వేదికలపై న్యాయ శబ్దం • చర్యల్లో ఫలితం భద్రాచలంకు గౌరవం మాటల్లో కాదు కాంగ్రెస్ చర్యలతోనే నిజమవుతుంది.

## మీ కాలనీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి


**జయభేరి, ఎల్బీనగర్ :**



వనస్థలిపురం డివిజన్లో శక్తి నగర్ కాలనీలో దోమలు నివారణ వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై జరిగిన కార్యక్రమం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ అన్ని కాలనీలో వాసుల అందరికి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా చుట్టుపక్కల పచ్చగడ్డి, తడి చెత్త, చెత్త కవర్లు, మురికి నీళ్లు నిల్వ ఉండడం వలన, వాడి పడేసిన కొబ్బరి బోండాలు, మన ఇంటి పైన ఉన్న ట్యాంక్ శుభ్రం లేకపోవడం, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు వ్యాపించగల పరిస్థితులు ఉన్నాయి. అందుకు గాను మీ కాలనీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కాలనీ వాసులందరికీ వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ సేవ ఇస్లావత్. మన్నెమ్మ ఏఈ, అశ్విని కుమారి డిపిఓ, టి ఆర్ ప్రసాద్ ఏఈ, శానిటేషన్ కే రాజగోపాల్ డీజీఎం, డాక్టర్ నాగేష్ నాయక్, ఏఎంఓ హెచ్. డి యాదగిరి, పర్వతాలు ఏఈ ఎలక్ట్రిసిటీ, క్రిస్టియన్ కాలనీ ప్రెసిడెంట్ హరేందర్ రెడ్డి, నాగార్జున కాలనీ ప్రెసిడెంట్మోహన్ రెడ్డి, వెంకటరమణ కాలనీ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, ఈస్ట్ కాలనీ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, రాజిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, రేడియో కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్ ప్రెసిడెంట్, అనురాధ ప్రెసిడెంట్ ఈశ్వర్, పద్మావతి ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ఈస్ట్ ప్రెసిడెంట్ యాదవ రెడ్డి, మల్లికార్జున నగర్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్, నిరంజన్, జాంగిర్ నగర్ కాలనీ యూసుఫ్ బాయ్, సాయి కిరణ్ గౌడ్, జిహెచ్ఎంసి సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దయగల హృదయమే భగవన్నిలయం

- మానవత్వం మరిచి కర్కషత్వంతో వదిలివేసిన కుటుంబీకులు.. మానవత్వం చూపిన పట్టణ పోలీసులు
- 80 ఏళ్ల వృద్ధురాలని FCN ఓల్డ్ ఏజ్ హోమ్ లో చేర్పించిన పట్టణ సిఐ విజయకుమార్





**జయభేరి, షాద్ నగర్ :**

కర్కషత్వంతో మానవత్వం లేని కుటుంబీకులు వద్దనుకున్నారు. అభం శుభం తెలియని 80 ఏళ్ల వృద్ధురాలిని అనాగరికంగా పట్టణ రైల్వే స్టేషన్ నుండి రైల్వే ప్లాట్ఫామ్ పై వదిలివేశారు. దయగల హృదయముగల భగవంతుడు షాద్నగర్ పట్టణ పెట్రోలింగ్ పోలీసుల కళ్ళలో ఆమెను పడేటట్లు చేశాడు. నిన్న రాత్రి పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తున్న పోలీసులు రైల్వే ప్లాట్ ఫారంపై పై ఒక 80 ఏళ్ల ముసలావిడ ఉండడం గమనించి వెంటనే పట్టణ సీఐ కు తెలుపగా దయార్ద్ర హృదయుడు, మంచి మానవత్వం కలిగిన సిఐ విజయకుమార్ వెంటనే స్పందించి ఆమె వివరాలు కనుక్కునే ప్రయత్నం చేయగా వివరాలు కూడా చెప్పలేని స్థితిలో ఉన్న ఆ ముసలావిడను మానవత్వంతో లింగారెడ్డిగూడెం సమీపంలో నేషనల్ 44 హైవే పక్కన గల FCN ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులతో మాట్లాడి ఆమెను ఓల్డ్ ఏజ్ హోమ్ లో చేర్పించారు. ఇంతకుముందు కూడా సిఐ విజయ్ కుమార్ శంషాబాద్ ఏరియాలో కూడా ఇలాగే ఎంతో మంది అనాధలుగా మిగిలిపోయిన వారిని ఓల్డ్ ఏజ్ హోమ్ లో చేర్పించినట్టు సమాచారం. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి ఆదర్శంగా నిలుస్తున్న, ఖాకీ డ్రెస్ లో కూడా మానవత్వాన్ని ప్రదర్శిస్తున్న షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ తో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తున్న పోలీసులకు కూడా పట్టణ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారు చూపిస్తున్న మానవత్వానికి, భగవంతుని మరో రూపంగా భావిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని IG colony మరియు విద్యా మారుతి నగర్ లో పర్యటించారు. కాలనీ లో ప్రధాన సమస్యలు డ్రైనేజీ, రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పార్కు ల అభివృద్ధికి అలాగే విద్యా మారుతి నగర్ లో వాటర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నా వంతు కృషి తప్పకుండ చేస్తా..



**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపల్ 8వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న CC రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఘట్కేసర్ మునిసిపల్ 8వ వార్డులో నిర్మిస్తున్న పనులను స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తో కలిసి పరిశీలించడం జరిగింది అని, రానున్న రోజుల్లో ప్రతి వార్డు అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి తప్పకుండ చేస్తానని తెలుపుతూ.. సంబంధిత కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యమైన సిమెంట్ వాడాలని సూచిస్తూ.. పదవిలో ఉన్న లేకున్నా అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హేమలత గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచెందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు గణేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**జయభేరి, ఉప్పల్ :**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు సంభు పాండు గుప్త ఆధ్వర్యంలో IVF 12 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. అన్నిదానాల కన్న రక్తదానం గొప్పది అని ఆయన అన్నారు. రక్తదానం చేయటం నిర్జీవమవుతున్న మనిషికి జీవాన్ని, జీవితాన్ని దానం చేసినట్లే అని రక్తదానం చేద్దాం మానవత్వాన్ని చాటుకుందాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన అందరూ బాధ్యతగా తీసుకోవాలి

- షాద్ నగర్ సీఐ సి. విజయ్ కుమార్



**జయభేరి, షాద్ నగర్ :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవం సందర్భంగా బుధవారం షాద్ నగర్ పట్టణంలో విశ్వభారతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో స్లోగన్ రైటింగ్, చిత్ర లేఖనం కాంపిటీషన్ నిర్వహించారు. నినాద రచన పోటీలలో ప్రతిభ చూపిన విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణ సీఐ సి. విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం 1098 నెంబర్ కి సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సై ప్రణయ్ కళాశాల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## 27న జరిగే టిపిటిఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి

- కరపత్రికను విడుదల చేస్తున్న టిపిటిఎఫ్ సభ్యులు

**జయభేరి, గజ్వేల్, జూన్ 25 :**

తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 27న ఇందిరాపార్క్ హైదరాబాదులో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని బుధవారం టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ కార్యాలయంలో జోన్ కన్వీనర్ జే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరపత్రీక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యను కార్పొరేటీకరణ విధానాన్ని వ్యతిరేకించి కామన్ స్కూల్ విధానాన్ని తీసుకురావడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాజులు జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి ,సీనియర్ నాయకులు రామచంద్రం, ఎల్లయ్య, శంకర్ మరియు మండలాల అధ్యక్షులు సత్తయ్య, గోవర్ధన్ రెడ్డి, పర్వతం, నరసయ్య, నాగరాజు, ప్రధాన కార్యదర్శిలు వెంకట్ రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బేస్ బాల్ పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు.



**జయభేరి, పరవాడ:**

గడిచిన కొద్ది సంవత్సరాల నుండి వివిధ బేస్ పోటీలలో ప్రతిభ కనభరుస్తున్న సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు హెచ్. కుమార్, కె.తనీష్‌సాయి ఎంమ్.లక్ష్యలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని హపూర్ జిల్లా ఘరముఖ్తేశ్వర్ లో ఈ నెల 27 నుండి వచ్చే నెల 01 వ తారీకు వరకు జరుగు 33 వ జూనియర్ నేషనల్ బేస్బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొనాచున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తెలిపారు. ఎంపిక అయినా విద్యార్థులతో పాటు కోచ్ రాజేష్ ను సంస్కృతి గ్లోబల్ స్కూల్ సీఈఓ కె. నిశాంత్ అభినందనలు తెలిపారు.

## రైతు భరోసా సంబరాలు



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 24 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా కార్యక్రమం ద్వారా గత తొమ్మిది రోజుల్లో 9000 కోట్లకు పైగా నిధులు రైతులకు నేరుగా జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మోతిలాల్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మండల నాయకులు పడాల చంద్రం, ఎలగల వెంకటేశ్వర్లు, దొమ్మాట బాబు, శ్రీరామ్మూర్తి, భానోత్ వినోద్ నాయక్, సురేష్, వెంకటేష్, రమేష్, శ్రీను ,దేవేందర్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

- పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం




**జయభేరి, షాద్ నగర్ జూన్ 24 :**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు మంగళవారం బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... పేద విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని నాణ్యమైన విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు భారం కాకుండా ఆసరాగా ఉండే విధంగా విద్యార్థులు చదువుకోవాలనే ఉద్దేశంతో వారికి అవసరమైన నోట్ పుస్తకాలు, బ్యాగులు అందజేయడం జరిగిందని అన్నారు. పాఠశాలకు అవసరమైన మరిన్ని వసతులు కూడా భవిష్యత్తులో కల్పిస్తామని సహాయ సహకారం అందించడానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు విరాళం అందించిన నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన ప్రధానోపాధ్యాయుడు గోపాల్. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫరూక్ నగర్ మండల విద్యాధికారి మనోహర్ , విరాళం అందించిన దాతలు పాండు గౌడ్, స్వామి, బౌరయ్య, మల్లేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అరుంధతి వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్, ఉపాధ్యాయుడు రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లపై ఏపీ సర్కార్ కసరత్తు

**జయభేరి, విజయవాడ, జూన్ 25:**



తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కారణమవుతున్న బనకచర్లపై నిజానిజాలు కేంద్రం ముందు ఉంచి అనుమతులు పొందాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ చేస్తున్న ప్రచారాన్నికి విరుగుడు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే తెలంగాణకు చెందిన సీఎం, మంత్రులు కేంద్ర జలవనరుల శాఖ మంత్రితో సమావేశమై బనకచర్లపై ఫిర్యాదుల చేశారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం కూడా కేంద్రంతో కలవాలని చూస్తోంది.

ప్రత్యేక బృందంతో ఢిల్లీ వెళ్లాలని భావిస్తోంది. పోలవరంబనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ప్రత్యేక బృందాన్ని ఢిల్లీ పంపాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుతో తెలంగాణలో ఎలాంటి ఇబ్బంది ఉండదని వారిని ఒప్పించనుంది. ఇందతా రాజకీయం కోసం బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని తెలియజేయనుంది. పూర్తి వివరాలు కేంద్రం ముందు ఉంచిన తర్వాత వారి సమక్షంలోనే ఏపీ తెలంగాణ మధ్య చర్చలు జరిగేలా చూడనుంది. వారి సంప్రదింపులతోనే ప్రక్రియను వేగవంతం చేయబోతోంది. కేబినెట్ భేటీలో ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిపై ముగ్గురు నలుగుర మంత్రులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అనుసంధాన ప్రాజెక్టుపై కేంద్రానికి నివేదిక సమర్పించినందున మరోసారి ఓ ప్రత్యేక బృందంతో వెళ్లి నిజానిజాలు వెల్లడించాలని నిర్ణయించారు. తెలంగాణ పార్టీలు ఏకమై రాజకీయ పోరాటం చేస్తున్నందు అదే రీతిలో విరుగుడు చర్యలు తీసుకోవాలని భావించారు. ప్రత్యేక బృందం వెళ్లడం ఉత్తమైన మార్గంగా తేల్చారు. సమగ్ర సమాచారంతో ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి, జలవనరుల శాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రిని కలవాలని నిశ్చయించారు.

ఎవరి ఆధ్వర్యంలో ఢిల్లీ వెళ్లాలనే విషయంపై క్లారిటీ లేదు. పూర్తి సమాచారంతో ప్రత్యేక వినతి పత్రం, అందుకు తగ్గ డాక్యుమెంట్స్ రెడీ చేయాలని అధికారులు ఆదేశించారు. అనంతరం ఢిల్లీలో అపాయింట్మెంట్ లభించినదాని బట్టి బృందం వెళ్లనుంది. తెలంగాణలో కేవలం రాజకీయంగా లబ్ధిపొందాలని దీన్ని బీఆర్ఎస్ ప్రచారం చేస్తోందని మంత్రులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ అసెంబ్లీలో దీనిపై చర్చ జరిగే అవకాశం ఉందన్నారు. సముద్రంలోకి వెళ్లే వృథా నీటిలో 200 టీఎంసీలను సీమకు తరలించేందుకు బనకచర్ల రూపొందిస్తున్నామని అన్నారు. దీని వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమో అర్థం కావడం లేదని ఆశ్చర్యపోయారు. ఇప్పటికే ఈ బనకచర్ల ప్రాజెక్టుపై ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్రానికి సమర్పించింది ఏపీ ప్రభుత్వం.

ప్రాజెక్టు నిర్మాణానికి అటవీ పర్యావరణశాఖ అనుమతులు వస్తే పూర్తి స్థాయి ప్రాజెక్టు రిపోర్టు కేంద్రానికి సమర్పించనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు కానీ ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదనందున వారు చేసే విమర్శలపై స్పందించాల్సిన అవసరం లేదని కేబినెట్‌లో సీఎం చంద్రబాబు చెప్పారు. మీడియాతో మాట్లాడే టైంలో సంయమనం పాటించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంతోపాటు అన్ని పార్టీలు బనకచర్లకు వ్యతిరేకంగా స్వరం అందుకున్నాయి. అసలు ఈ ప్రాజెక్టుకు ఆద్యం పోసింది కేసీఆర్ అంటు కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రాజెక్టును అడ్డుకోవాలని కేంద్ర మంత్రులను కూడా సీఎం రేవంత్ రెడ్డి బృందం కలిసింది. బనచర్ల అడ్డుకోవడానికి రేవంత్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని చంద్రబాబుతో లాలూచీ పడ్డారని బీఆర్ఎస్ ఆరోపిస్తూ వచ్చింది.

# మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**జయభేరి, పరవాడ**




వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో దిబ్బల గొర్లవాని పాలెం, వెన్నెల పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని ఎం. రమాదేవి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పరవాడ మండలంలో గల దిబ్బల గొర్లవాని పాలెం, వెన్నెల పాలెం గ్రామ వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.

ఖరీఫ్ సాగు ప్రారంభమైనందుకు ముందుగా పచ్చి రొట్టె విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా తీసుకొని ప్రధాన పంటకు ముందుగా సాగు చేసి భూమిలో కలియుదున్నడం వలన భూసారం పెంచుకోవాలని సూచించారు.ఈ ఖరీఫ్ సీజన్ కు గాను 150 క్వింటాళ్లు వరి విత్తనాలను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. రకాల వారీగా సాంబ మసూరి 70 క్వింటాళ్లు , ఆర్జీఎల్ 2537 రకం 70 క్వింటాళ్లు, ఆర్ఎన్ఆర్ 15048 రకం 5క్వింటాల్లో, ఎం టి యు 1224 రకం ఆరు క్వింటాల్లో, ఎం టి యు 1318 రకం రెండు క్వింటాల్లు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎం రమాదేవితో పాటు ఎం ఈ ఓ లు ఎన్ నారాయణరెడ్డి, ఎమ్ ఎన్ మూర్తి, వ్యవసాయ సహాయకులు అనిత మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల మాధ్యమ పుస్తకాలను పంపిణీ చేసిన స్పందన ట్రస్ట్

- పంపిణీ చేసిన పుస్తకాలతో స్పందన ట్రస్టు నిర్వాహకులు, టీచర్ లు

**జయభేరి, గజ్వేల్, జూన్ 25 :**




మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చాంద్ ఖాన్ మక్తలో హైదరాబాదుకు చెందిన స్పందన ట్రస్ట్ వారు పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు సుమారు 18 వేల రూపాయల విలువ గల ఆంగ్ల మాధ్యమ పుస్తకాలను... ఇందులో రైటింగ్ బుక్ డ్రాయింగ్ బుక్ పరిసరాల విజ్ఞానం బుక్కు తర్వాత తెలుగు బుక్కులు మొదలవి ఒక్కొక్క విద్యార్థికి సుమారు 500 చొప్పున అందరు విద్యార్థులకు అందించడం జరిగింది.

కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నతలు కావాలని కోరడం జరిగింది. అలాగే కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కనకరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఈ సదుపాయాలని సద్వినియోగం చేసుకొని అన్నిటిని ప్రతిరోజు పూర్తిచేయాలని ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని కోరారు. అలాగే సజనీతా రెడ్డి, ఏఏపీసి చైర్మన్ పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి పాల్గొని విద్యార్థులు బాగా చదువుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు బిక్షపతి రెడ్డి, కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ సహ ఉపాధ్యాయురాలు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకి నిలయంగా లంకెలపాలెం జంక్షన్

**జయభేరి, పరవాడ:**



అనకాపల్లి జిల్లాలో జీవీఎంసీ పరిధిలో లంకెలపాలెం జంక్షన్ నిత్యం ఎంతో రద్దీగా ఉంటూ తరచూ ప్రమాదాలకి నిలయంగా మారిపోయింది. తాజాగా సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ముగ్గురు అక్కడకక్కడే మృతి చెందడం,పలువురుకి గాయలు అవ్వడం ఈ ప్రమాదం చూసిన స్థానికలను మనసలను కలిచివేసింది. ఈ జంక్షన్లో తరచూ ప్రమాదాలు చోటు చేసుకోవడం ఆనవాయితీగా మారిందని స్థానికంగా ఫార్మాసిటీ నెలకొల్పడం వల్ల ప్రతి రోజు వేలాది మంది ఉద్యోగులు ఈ జంక్షన్ గుండా ప్రయాణం చేయడం, ఫార్మా పరిశ్రమలకు ముడిసరుకు రవాణా చేసే లారీలు, ఉద్యోగులను పరిశ్రమలకు చేరవేసే బస్సులు, బొగ్గు లారీలు అదేవిధంగా జాతీయ రహదారి అవడం వలన ఈ కూడలి విపరీతంగా రద్దీగా తయారయ్యి అనకాపల్లి జిల్లాలో అతి రద్దీ కూడలిగా లంకెలపాలెం మారింది ముఖ్యంగా ఉదయం మరియు సాయంత్రం వేళల్లో ఈ కూడలి విపరీతమైన ట్రాఫిక్ జామ్ తో గంటలు గంటలు ట్రాఫిక్ లో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇలాంటి ప్రమాదాలు ముందు ముందు జరగకుండా పోలీస్ శాఖ వారు తగు చర్యలు చేపట్టాలని,ప్రభుత్వం దీని పై ఇప్పటికైనా స్పందించి లంకెలపాలెం జంక్షన్ లో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళిక చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఎమర్జెన్సీపై ఇంతవరకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పలేదు

**జయభేరి, నల్గొండ :**

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. ఎమర్జెన్సీ పాలనపై కాంగ్రెస్ ఈనాటికి క్షమాపణ చెప్పకపోవడం దారుణం. రాజ్యాంగాన్ని అవమానించిన కాంగ్రెస్.. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ పాపులారిటీ చూసి రాహుల్ గాంధీ ఓర్వలేక పోతున్నారని అన్నారు.

ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్న రాహుల్ భారత ప్రధానిని తక్కువ చేసి మాట్లాడం సరైంది కాదు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు బలవంతంగా చేయించిన దుర్మార్గ పాలన కాంగ్రెస్ పార్టీది.. తెలంగాణ పై కేంద్రం ఏనాడు వివక్ష చూపలేదు.. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక కేంద్రంపై బురద జల్లారని అన్నారు.

## కిడ్నీ మార్పిడి ముఠా అరెస్టు

**జయభేరి, సూర్యాపేట:**

అక్రమంగా కిడ్నీ మార్పిడి చేసే ముఠాను కోదాడ పోలీసులు పట్టుకున్నారు. కిడ్నీ మార్పిడికి కావాల్సిన సర్టిఫికెట్లు ఇప్పిస్తామని నమ్మబలికి బాధితుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారు. కోదాడకు చెందిన నరేష్ అనే కిడ్నీ రోగికి విజయవాడలో ఆపరేషన్ జరిగింది. బాధితుడి నుంచి 22 లక్షలు పది మంది ముఠా కాజేసింది. ఆపరేషన్ సమయంలో వైద్యులకు డబ్బు చెల్లించకుండా పరార్ అలయింది. ఇప్పటికి 10 కిడ్నీ ఆపరేషన్లలో ముఠా సభ్యులు పాల్గోన్నట్లు పోలీసులు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## జూట 1 రేవంత్ రెడ్డి అయితే జూట 2 మహేష్ కుమార్ గౌడ్

**జయభేరి, సిద్దిపేట:**

సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. హరీష్ రావు మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అబద్ధాల్లో సీఎం రేవంత్ రెడ్డితో పోటీపడుతున్నాడు. రుణమాఫీపై బహిరంగ చర్చకు పోదాం నేను రెడీ. ఎక్కడికి రమ్మంటారో మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలి. మహేష్ కుమార్ గౌడ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు. జూట 1 రేవంత్ రెడ్డి అయితే జూట 2 మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదు ఓడిపోతామని భయంతోనే కదా మహేష్ కుమార్ గౌడ్. ఏ టీవీలో కూర్చుందామో చెప్పు. ఎక్కడ మాట్లాడుతామో చెప్పు. నేను సిద్ధం. నువ్వు వస్తావా అని నిలదీసారు.

## వైభవంగా అప్పన్న నిత్య కళ్యాణం

**జయభేరి, సింహాచలం:**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## సిట్ కస్టడీకి కాకాణి

**జయభేరి, నెల్లూరు :**

గ్రావెల్ అక్రమ రవాణా కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరు సెంట్రల్ జైలులో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కృష్ణపట్నం పోర్టు పీఎస్ కు తరలించారు. . ఇవాళ, రేపు సిట్ అధికారులు కాకాణిని ప్రశ్నించనున్నారు. గ్రావెల్ అక్రమ రవాణా కేసులో ఎంపీ మాగుంట సంతకాన్ని ఫోర్జరీ చేశారనే కేసులో కాకాణి ఏ2గా ఉన్నారు.

# నేడు ఇది కొత్త ఎమర్జెన్సీ..!

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
- షాద్ నగర్ లో బిజెపి ఆధ్వర్యంలో సంవిధాన్ హత్య దివస్ అభియాన్
- ఎమర్జెన్సీలో జైలుకెళ్ళిన ఉద్యమకారులకు, జర్నలిస్టులకు సన్మానం
- ఫోన్ ట్యాపింగ్ చేసి ఎమర్జెన్సీని తలపింప చేశారు



జయభేరి, షాద్ నగర్ :

భారతదేశంలో 1975 ఎమర్జెన్సీ తర్వాత మరోసారి కొత్త ఎమర్జెన్సీని ప్రజలు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఏబికాంప్లెక్స్ లో జరిగిన సంవిధాన్ హత్య దివస్ అభియాన్ కార్యక్రమానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీలో ఆనాడు జైలు కెళ్లిన ఉద్యమకారులను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆనాడు మీడియా గొంతు నొక్కిన ఇంద్ర గాంధీ ప్రభుత్వ నిరంకుశ ధోరణినీ గుర్తు చేస్తూ నేటి జర్నలిస్టు ప్రతినిధులకు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆనాడు రాజ్యాంగంలో ప్రధానమైన ఆరు చట్టాల కారణంగా నేడు పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడని గుర్తు చేశారు. ఆనాడు ఎమర్జెన్సీలో కోటి మందిని ఆనాటి ఇందిరా ప్రభుత్వం కుటుంబ నియంత్రణ చికిత్సలు బలవంతంగా చేసిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఆమోదం లేకుండా ప్రజల పట్ల కిరాతకంగా ఇందిరా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. 15 ఏళ్ల మైనర్ బాలుడిని కూడా ఆపరేషన్ చేశారని గుర్తుచేశారు. ఒక మురికివాడపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి వందలాది మందిని చంపితే జనతా ప్రభుత్వం వచ్చాక ఆ విషయం వెలుగు చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ నడిబొడులో ప్రజలను ఎన్కౌంటర్ చేసిన పాపం కాంగ్రెస్ ఎమర్జెన్సీ ప్రభుత్వాన్నిదని విమర్శించారు. రాజ్యాంగం ఎంతో చక్కగా అమలు చేస్తున్న భారతదేశం నాదేశం అని ఎంతోమంది గర్వంగా చెప్పుకుంటున్నారని అన్నారు. ఇలాంటి భారతదేశంలో రాజ్యాంగ చట్టాలను పరిరక్షించాల్సిన కొందరు పాలకులు పరిహాసం చేస్తున్నారని దానికి నిదర్శనమే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమని విమర్శించారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం అన్యాయమని అన్నారు. కొన్నేళ్ల నుంచి గత ప్రభుత్వం 50వేల మంది ఫోన్లను ట్యాపింగ్ చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడింది అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏబి కాంప్లెక్స్ లో ఎమర్జెన్సీలో జైలు జీవితాన్ని అనుభవించిన స్థానికులు కందూరి కృష్ణారెడ్డి సిరసని, బాల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వీరాంజనేయులు గౌడ్, మహమ్మద్ జామిలను ప్రత్యేకంగా సన్మానించారు. అదేవిధంగా స్థానిక జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, బాల రాజేష్ సారాపు రమేష్ భాస్కర్ రమేష్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్‌గుప్తా ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా అందే బాబయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, దేపల్లి అశోక్ గౌడ్, కమ్మరి భూపాల్ చారి, కందూరు మనోహర్ రెడ్డి, నందిగామ వెంకటేష్, ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు.



## భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయి

- శుభాంశు శుక్లా రోదసి యాత్రపై రాష్ట్రపతి

జయభేరి, న్యూ డిల్లీ జూన్ 25:

భారతదేశానికి చెందిన వ్యోమగామి శుభాంశు శుక్లా యాక్సియం4 మిషన్‌లో భాగంగా బుధవారం రోదసిలోకి వెళ్లారు. దాంతో దాదాపు 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారత వ్యోమగామిగా ఆయన చరిత్రలో సృష్టించారు. ఈ మిషన్‌కు శుక్లా గ్రూప్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రయోగం సక్సెస్‌పై తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు.ఫాల్కన్ 9 రాకెట్‌లో భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త మైలురాయిని నెలకొల్పారని రాష్ట్రపతి అన్నారు. వారి ప్రయాణంపై దేశం మొత్తం సంతోషంగా, గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు. 'మీరు, యాక్సియం4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు కలిసి ప్రపంచం అంతా ఒకే కుటుంబమని నిరూపించారు.' అని రాష్ట్రపతి ప్రశంసించారు.నాసా, ఇస్రో మధ్య శాశ్వత భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే ఈ మిషన్ విజయవంతం కావాలని తాను ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ముర్ము చెప్పారు. అక్కడ వ్యోమగాములు చేసే విస్తృత ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు, అంతరిక్ష యాత్రలకు ముందడుగుగా మారనున్నాయని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ప్రయోగం విజయవంతమైంది.ఫాల్కన్ 9 రాకెట్ సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు వారు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విడిపోయి భూకక్ష్యలోకి ప్రవేశించింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంటే గురువారం సాయంత్రం 4.30 గంటలకు వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం కానుంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజులపాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతోపాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో వ్యోమగాములు అక్కడి నుంచి మాట్లాడనున్నారు.

## లాభాల బాటలో కాకినాడ సహకార బ్యాంక్

జయభేరి, కాకినాడ:

ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలను ది.కాకినాడ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్ అందిస్తోందని ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 15.64 కోట్ల రూపాయలు నికర లాభం ఆర్జించిందని బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర పేర్కొన్నారు..కాకినాడ జయ రెసిడెన్సిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్యాంక్ 46వ వార్షిక ఆదాయం వివరాలను వెల్లడించారు..46 బ్రాంచీలలో 1859 కోట్ల టర్నోవర్తో రెండవ స్థానంలో ఉందని ఈఏడాది మార్చి 31కి 1110.40 కోట్ల డిపాజిట్లు, 750.16 కోట్లు రుణాలు ఉన్నట్లు చెప్పారు. మార్చి 31 నాటికి 54 వేల 243 మంది సభ్యుల 29.37 కోట్లు వాటా ధనం కలిగి ఉందని అలాగే బ్యాంకుకు 184.56 కోట్లు సొంత నిధులు ఉన్నాయన్నారు.ఈఏడాది సభ్యులకు 12 శాతం డివిడెంట్ ఇచ్చేందుకు పాలకవర్గం ఆమోదించిందని గతంలో లాగానే ఈ ఏడాది కూడా ఏ గ్రేడ్ సాధించి ముందంజలో ఉందని బ్యాంక్ డిపాజిట్లు 1000 కోట్లు దాటడంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టైర్ త్రీ స్థాయి బ్యాంకుగా గుర్తించిందని తెలియజేశారు...ఈమీడియా సమావేశంలో బ్యాంక్ వైస్ చైర్మన్ తోట సుధీర్, డైరెక్టర్లు సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, కంటిపూడి సత్యనారాయణ, అయ్యగారి వెంకటేష్,ఎండి సుధీర్ కుమార్, సీఈవో సుగుణరావు, బోర్డు మేనేజ్మెంట్ సభ్యులు నల్లమిల్లి జనార్ధన రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు...

## కేజీవి లో డార్మెటరీ గదులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్

జయభేరి, మంచిర్యాల:

బుధవారం నాడు మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం* లో *రూ. 82 లక్షల నిధులతో నిర్మించనున్న అదనపు డార్మెటరీ గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన* కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి *డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షా రంగ అభివృద్ధిలో బాలికలకు మరింత అనుకూల వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమాజంలో బాలికల విద్యాభివృద్ధి ద్వారానే సమానత్వం సాధ్యమవుతుందన్న దృక్పథంతో ఈ ప్రాజెక్టును తీసుకొచ్చామని మంత్రి పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థినులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## అంజలిని చంపడం కరక్టే

జయభేరి, నల్గొండ:

హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో ఓ ప్రేమ జంట కలిసి తల్లిని దారుణంగా చంపిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. హత్యలో పాల్గొన్న ప్రేమికుడు "శివ" అనే వ్యక్తి స్వస్థలం నల్లగొండ జిల్లా పరిధిలోని కట్టంగూరు మండలానికి చెందిన వ్యక్తి డిజె శివ అని పిలుస్తారట. అయితే.. నిందితుడు శివ తల్లి సంతోషి మాత్రం సంచలన వ్యాఖ్యలు చేసింది. అమ్మాయి తల్లి అంజలీని చంపడం కరెక్టేనంటూ ఆమె మాట్లాడిన ఆడ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## వివాహితపై బ్లేడ్ దాడి

జయభేరి, భీమవరం:

వివాహితపై వ్యక్తి బ్లేడుతో దాడి చేసిన ఘటన భీమవరం పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది.గతంలో వీరిద్దరూ కలిసి ఒకే చోట పనిచేసిన సమయంలో వీరి మధ్య పరిచయం ఏర్పడింది. బాధితురాలు నాగమణిపై హేమంత్ అనే వ్యక్తి దాడి చేశాడు. గతంలో వీరిద్దరూ కలిసి ఒకే చోట పనిచేసిన సమయంలో వీరి మధ్య పరిచయం ఏర్పడింది. నాగమణికి వివాహం జరిగింది హేమంత్ కు వివాహం జరిగింది.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన.. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం

- బిఆర్ఎస్ కు టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సవాల్
- బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది
- బీజేపీ రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య కవితకు మద్దతు మాట్లాడటం విచారకరం
- కవిత చెప్పినట్టు బీఆర్ఎస్‌లో దెయ్యాలుంటే... కాంగ్రెస్‌లో దేవతలున్నారు




జయభేరి, హైదరాబాద్ జూన్ 25 :

నిన్నటి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు పదేళ్ల బిఆర్ ఎస్ పాలన..ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం అని టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. న్యాయం స్థానం తీర్పుకు అనుగుణంగానే రాష్ట్రంలో స్థానికల ఎన్నికల నిర్వహణ ఉంటుంది బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ పార్టీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. బుధవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతూ కాంగ్రెస్ 18 నెలల పాలన గోల్డెన్ పిరియడ్ బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి నేతలు నోరు మెదపడం లేదు బీసీ రిజర్వేషన్లు ఇచ్చి తీరాలని కాంగ్రెస్ పార్టీ తపన నిన్న జరిగిన పీసీసీ, పీఏసీ సమావేశాలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ సమావేశాల్లో రాబోయే స్థానిక ఎన్నికలకు, జుబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పార్టీని సన్నద్ధం చేసేలా పలు కీలక నిర్ణయాలుతో వచ్చే ghmc ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించాం జుబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేయడమే కాదు గెలిచేది మేమే రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమచేసి రికార్డు సృష్టించడమే కాదు, కాంగ్రెస్ రైతు పక్షపాతి ప్రభుత్వమని మరోసారి నిరూపించుకున్నామని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది తెలంగాణలో ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీదే విజయం స్థానిక ఎన్నికల్లో, జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తిరుగుండదు. మూ ముక్కలాటతో బిఆర్ ఏ స్ పార్టీ పని ముగిసింది కవిత చెప్పినట్టు బీఆర్ఎస్‌లో దెయ్యాలుంటే... కాంగ్రెస్‌లో దేవతలున్నారు మహిళల అభివృద్ధి గురించి కవిత మాట్లాడటం సిగ్గుచేటు బీజేపీ రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య కవితకు మద్దతు మాట్లాడటం విచారకరం క్యాబినెట్ లో 5 గురు దళితులకు చోటు కల్పించాం రైతు సంక్షేమం కోసం లక్షా 4 వేల కోట్లు కేటాయించాం పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో వెలగబెట్టింది ఏంటి అంటే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఫోన్ ట్యాపింగ్ చేశారు ఫోన్ ట్యాపింగ్ తో సినీ తారల కుటుంబంలో చిచ్చు పెట్టారు. తుదకు సొంత పార్టీ ఎమ్మెల్యేల ఫోన్లను ట్యాపింగ్ చేశారు దేశ చరిత్రలో ఫోన్ ట్యాపింగ్ హేయమైన చర్య ఫోన్ ట్యాపింగ్ లో ఎంతటి వారు ఉన్నాసరే శిక్ష తప్పదు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ పలు పథకాల్లో జరిగిన కుంభకోణాలను వెలుగుతీసి ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు సరిగ్గా పూర్తి చేయలేదు కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు సంతృప్తిగా ఉన్నారు అభూత కల్పనతో బిఆర్ యస్ పార్టీ సోషల్ మీడియా నడుపుతున్నారు వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు కేంద్రం ప్రభుత్వం రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నిధులను, పథకాలను మంజూరు చేయకుండా వివక్ష చూపిస్తోంది బనకచర్లతో రాష్ట్రానికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరకోం పోతిరెడ్డి ప్రాజెక్టు కట్టుకోమని జీవోలు ఇచ్చింది బిఆర్ఎస్ కదా? కృష్ణాజలాల విషయంలో హరీశ్ రావు సంతకం ఎందుకు పెట్టారని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు

## కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టింది


జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 25:

భారత దేశ చరిత్రలోనే చీకటి అధ్యాయంగా మిగిలిపోయిన ఎమర్జెన్సీ విధించి నేటితో 50 ఏళ్లు పూర్తయ్యాయి.. బీజేపీ దేశవ్యాప్తంగా సంవిధాన్ హత్యా దివస్ అభియాన్‌ను నిర్వహిస్తోంది. మరోవైపు దేశంలో ఎమర్జెన్సీ పరిస్థితులపై దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయమన్నారు. ఈరోజును సంవిధాన్ హత్య దివస్‌గా భారత ప్రజలు జరుపుకుంటున్నారని మోదీ చెప్పారు.

అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని అరెస్ట్ చేసిందని ఆరోపించారు. అత్యవసర పరిస్థితిని ఏ భారతీయుడు మరచిపోలేరని.. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడినవారికి మా సెల్యూట్ అంటూ ట్వీట్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించేందుకు.. రాజ్యాంగంలోని సూత్రాలను బలోపేతం చేస్తామన్నారు మోదీ.. వికసిత్ భారత్ సాధించేందుకు కృషి చేస్తున్నామన్న ప్రధాని.. పేదలు, అణగారిన వర్గాల కలలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు..కాంగ్రెస్ పార్టీ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు.

భారతదేశంలో జూన్ 25, 1975న అత్యవసర పరిస్థితి విధించారు.. అయితే.. భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయాలలో ఒకటైన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి యాభై సంవత్సరాలు గడిచిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టిన సమయం అది అంటూ పేర్కొన్నారు. మన రాజ్యాంగం స్వరాన్ని ఎలా అణచివేశారో ఏ భారతీయుడు మర్చిపోలేడు.. పార్లమెంటు స్వరాన్ని అణచివేసి, కోర్టులను నియంత్రించడానికి ప్రయత్నాలు జరిగాయి. 42వ సవరణ వారి చర్యలకు ఒక ప్రధాన ఉదాహరణ. పేదలు, అణగారిన వర్గాలు, దళితులను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాటంలో దృఢంగా నిలిచిన వారందరికీ మేము వందనం చేస్తున్నామని ప్రధానమంత్రి అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని రక్షించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను అంకితం చేశారని తెలిపారు.






సమిష్టి పోరాటం ఫలితంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి, కొత్తగా ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది, కానీ వారు ఆ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారని గుర్తుచేశారు. "మన రాజ్యాంగంలో పొందుపరచబడిన సూత్రాలను బలోపేతం చేయడానికి - అభివృద్ధి చెందిన భారతదేశం అనే మన కలను సాకారం చేసుకోవడానికి మనం కలిసి పనిచేస్తున్నాము. మనం పురోగతిలో కొత్త శిఖరాలను అధిరోహిస్తాము.. పేదలు.. అణగారిన వర్గాల కలలను నెరవేర్చుతాము" అని ప్రధానమంత్రి రాశారు..

**నేను అప్పుడు ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌ని:**

మోడీ అత్యవసర పరిస్థితి రోజులను గుర్తుచేసుకున్నారు. అత్యవసర పరిస్థితి విధించినప్పుడు, నేను ఆర్ఎస్ఎస్ యువ ప్రచారక్‌ని అని అన్నారు. అత్యవసర పరిస్థితి వ్యతిరేక ఉద్యమం నాకు ఒక అభ్యాస అనుభవం. ఇది మన ప్రజాస్వామ్య నిర్మాణాన్ని రక్షించుకోవడం - ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది. అలాగే, రాజకీయ వర్గాల ప్రజల నుండి నేను చాలా నేర్చుకోగలిగాను.. అంటూ పేర్కొన్నారు.ఆ అనుభవాలలో కొన్నింటిని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ ఒక పుస్తకం రూపంలో సంకలనం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. ముందుమాటను స్వయంగా అత్యవసర పరిస్థితి వ్యతిరేక ఉద్యమంలో అనుభవజ్ఞుడైన హెచ్‌డి దేవెగౌడ రాశారు.. అని తెలిపారు. అత్యవసర పరిస్థితి నాటి చీకటి రోజులను లేదా ఆ సమయంలో వారి కుటుంబాలు ఎదుర్కొన్న అనుభవాలను గుర్తుచేసుకునే ప్రతి ఒక్కరూ వాటిని సోషల్ మీడియాలో పంచుకోవాలని నేను కోరుతున్నాను. ఇది 1975 నుండి 1977 వరకు ఉన్న సమయం గురించి యువతలో అవగాహన పెంచుతుంది.. అంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

## మాదక ద్రవ్యాల కేసులపై కఠినంగా వ్యవహరించాలి



జయభేరి, హైదరాబాద్:

జలవిహార్ లో మాదకద్రవ్య దుర్వినియోగం & అక్రమ రవాణాకు వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోస్టర్ లను ఆవిష్కరించారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, కార్పోరేషన్ చైర్మన్ లు మెట్టు సాయికుమార్ ,వీరయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ,సందీప్ శాండల్య తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ జనరల్ ,అనితా రామచంద్రన్ ఐఏఎస్, శైలజ ఐఏఎస్, హైదరాబాద్ సిపి సివి ఆనంద్,రాచకొండ సిపి సుధీర్ బాబు, హీరో నిఖిల్ తదితరులు పాల్గోన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో లో మన సమాజాన్ని కాపాడటానికి సంకల్పం తీసుకోవడమే ఈ కార్యక్రమం. శాంతి భద్రతల అదుపులో ఏ అంశాలనైన పక్కన పెట్టవచ్చు కాని మాదకద్రవ్యాల కేసు వస్తే రెండో ఆలోచన లేకుండా కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఈ ప్రపంచంలో పరిస్థితులు ఉన్నాయి క్షేత్రస్థాయిలో చెడుకు తొందరగా అలవాటు పడుతున్నారు. తప్పుడుకు తొందరగా, మంచికి చాలా ఆలస్యంగా ఎట్రాక్ట్ అవుతున్నారు . డ్రగ్స్ ఎవరు తీసుకోము, ఎవరు తీసుకున్న వారి వివరాలను పోలీస్ శాఖకు తెలియజేస్తామన్న ప్రతిజ్ఞను తీసుకోవాల్సిన అవసరం ఉంది. మొదటి థ్రిల్ గా అనిపిస్తుంది కాని అలవాటుగా మారితే జీవితాలు చెడిపోతాయి. ప్రస్తుతం శత్రువులు యువతపై దాడులు చేయాల్సిన అవసరం లేదు, చెడు వ్యసనాలు అలవాటు చేస్తే చాలు భవిష్యత్తు మొత్తం అంధకారంలోకి మారుతుం. పిల్లల భవిష్యత్తుపై ఆటలు ఆడే వారి పట్ల సమాజం కఠినంగా వ్యవహరించి, బహిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు.

## సోమశిలలో మంత్రి జూపల్లి పర్యటన



జయభేరి, నాగర్ కర్నూలు:

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కృష్ణానది తీరా ప్రాంతం టూరిజం అభివృద్ధితో యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.... కొల్లాపూర్ మండలం సోమశిల, అమరగిరి గ్రామాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. పుష్కర ఘాట్లు, కృష్ణానది, అమరగిరి ఐ ల్యాండ్ లో టూరిజం నిర్మిస్తున్న 18 నూతన కటేజీల స్థల పరిశీలన టూరిజం అధికారులతో కలిసి చూశారు. పర్యాటక ప్రదేశాల అభివృద్ధి పై మంత్రి జూపల్లి కృష్ణారావు అరా తీశారు. టూరిజం హబ్ గా కృష్ణానది తీరా ప్రాంతాలైన మల్లేశ్వరం, సోమశిల, అమరగిరి గ్రామాలను తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. కొల్లాపూర్ లో మదవస్వామి ఆలయం, రాజా ప్యాలెస్, జటప్రోలు పురాతనమైన ఆలయాలను అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. పర్యాటక ప్రదేశాలు అభివృద్ధి కావటంతో ఈ ప్రాంత యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని, సోమశిలలో 100 కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. నల్లమల్లలోని అచ్చంపేట, అమ్రాబాద్, కొల్లాపూర్ ప్రాంతాలలో ఫారెస్ట్ ఎకో పార్క్ లను నిర్మించి పర్యాటకులకు కనివిందు చేసే విదంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు.

